ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers


PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 262

బుధవారం 07 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

వందకు వంద కూటమికే...
బాబు పవన్ టార్గెట్!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిస్తే ఎలా ఉంటుందో 2024 ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. పవన్ చరిష్మా బాబు అనుభవం కలిసి బిగ్ సౌండ్ చేశాయి. ఏపీ రాజకీయాలను తిరగ రాశాయి. అంతకు ముందు ఎన్నడూ లేని విధంగా 95 శాతం సీటు షేర్ తో ఒక రాజకీయ అద్భుతాన్ని సృష్టించాయి. మళ్లీ రెండేళ్ళ తరువాత ఆ అద్భుతాన్ని రిపీట్ చేయాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. ఇది నిర్ణయం మాత్రమే కాదు గట్టి పట్టుదల అని చెప్పాల్సి ఉంది. వైసీపీకి ఆ మిగిలిన 5 శాతం సీటు షేర్ ని స్థానిక సంస్థల ఎన్నికల్లో దక్కకుండా చేయాలని ప్రతిన పూనాయి. చంద్రబాబు పవన్ ల మధ్య జరిగిన స్థానిక ఎన్నికల గురించిన చర్చ అయితే ఏపీలో వైసీపీకి నో చాన్స్ అంటూ చెక్ పెట్టేలా సాగింది అని అంటున్నారు.

ఒక్క సీటూ రాకుండా :ఏపీలో వైసీపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని ఉబలాటపడుతోంది. అయితే వైసీపీకి ఒక్క సీటు కూడా రానీయకుండా చేయాలని కూటమి గట్టి పంతం మీద ఉంది. కూటమి ఐక్యంగా ముందుకు సాగితే అది సాధ్యమే అని కూడా అంటున్నారు. కూటమిలో టీడీపీ జనసేన బీజేపీ పార్టీలు ఉన్నాయి. మూడు పార్టీలు వాటి నాయకులు క్యాడర్ అంతా కూడితే కనుక వైసీపీని ఈజీగానే ఢీ కొడతారని అంటున్నారు. పైగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పక్షానికే మొగ్గు ఉంటుంది. మరో సగం పాలన అంతా అధికార కూటమి చేతుల్లోనే ఉంటుంది కాబట్టి జనాలు కూడా తమ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని కూటమికే ఓటేస్తారు. దాంతో పాటు కూటమి రాజకీయ వ్యూహాలు కూడా తోడు అయితే కచ్చితంగా ▶2లో

టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి.. నేతలకు కీలక సూచనలు

తిరువూరు టీడీపీ వివాదంపై రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు
ఎమ్మెల్యే కొలికపూడి, బాలకోటయ్యలకు కీలక సూచనలు
దెందులూరు టోల్‌ప్లాజా ఘటనపైనా విచారణ
చింతమనేని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీనివాసరావు
క్రమశిక్షణ పాటించాలని నేతలకు స్పష్టం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు.

ముందుగా, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య తలెత్తిన విభేదాలపై పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఇరువురితో విడివిడిగా సమావేశమై, వారి మధ్య ఉన్న పరస్పర ఆరోపణలు, పార్టీకి అందిన ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసర వివాదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై వచ్చిన టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను చింతమనేని ప్రభాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది, లారీ డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు ఈ వివాదంతో చింతమనేనికి ఎటువంటి సంబంధం ▶2లో

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు.. రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ ▶2లో

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

ప్రభుత్వాధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ
సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 06)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా ▶2లో



జగన్ ను విమర్శించడానికే సభ పెట్టారు

ప్రొద్దుటూరు జల్ జీవన్ మిషన్ సభపై రవీంద్రనాథ్ రెడ్డి విమర్శలు
గత ప్రభుత్వ పనులకు కూటమి సర్కార్ క్రెడిట్ కొట్టేస్తోందని ఆరోపణ
ఉచిత ఇసుక పేరుతో కృష్ణా నదిని దోచుకుంటున్నారని ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

ప్రొద్దుటూరులో నిర్వహించిన జల్ జీవన్ మిషన్ సభ కేవలం ప్రచారం కోసమేనని... మాజీ ముఖ్యమంత్రి జగన్ ను విమర్శించడానికే పెట్టారని వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన పనులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం క్రెడిట్ కొట్టేస్తోందని విమర్శించారు.గత ప్రభుత్వ హయాంలోనే ఇంటింటికీ తాగునీటి కుళాయి కనెక్షన్లు, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ ప్రారంభమయ్యాయని రవీంద్రనాథ్ రెడ్డి గుర్తుచేశారు. ప్రొద్దుటూరు-మైలవరం రిజర్వాయర్ తాగునీటి ప్రాజెక్టు పనులు 90 శాతానికి పైగా తమ హయాంలోనే పూర్తయ్యాయని, 2022లోనే విజయవంతంగా ట్రయల్ రన్ కూడా నిర్వహించామని తెలిపారు. అలాగే, రూ.700 కోట్లతో ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం శాశ్వత తాగునీటి ప్రాజెక్టును చేపట్టింది కూడా తమ ప్రభుత్వమేనని అన్నారు.

స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం: రామ్మోహన్ నాయుడు

ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన ▶2లో

కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి నిరసనపై స్పందించిన ఎన్నికల సంఘం

ఈసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపేందుకు ఇండియా కూటమి నేతల యత్నం
భేటీకి తమను ఎవరూ సంప్రదించలేదని స్పష్టం చేసిన ఎన్నికల సంఘం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)

దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి నేతలు చేపట్టిన నిరసన ప్రదర్శనను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయితే, తమతో సమావేశం కోసం ఏ రాజకీయ పార్టీ నుంచి కూడా ముందస్తు అభ్యర్థన రాలేదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.



పార్లమెంట్ స్ట్రీట్ నుంచి ఈసీ కార్యాలయం వైపు 'ఇండియా' కూటమి నేతలు నిరసన ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు. వారిని ఆకాశవాణి భవన్, ▶2లో

100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 06)



ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ▶2లో

మాచవరం ఎస్సీ లపై జరిగిన దాడిలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హస్తం

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 6)

గురజాల నియోజకవర్గం మాచవరంలో రెండు రోజుల క్రితం టిడిపి పార్టీకి చెందిన ఎస్సీ సామాజిక వర్గాలు పై వైసీపీ ఎస్సీ వర్గీయులు దాడులు వెనుక మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి హస్తముందని, అధికారం కోల్పోయిన దళితులపై వైసీపీ సైకోల దాడులు ఆగటం లేదని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ ధ్వజమెత్తాడు. గత వైసిపి ప్రభుత్వం లో కూడా ఇదే గురుజాల నియోజకవర్గంలో దోమతోటి విక్రమ్, మంద ఏలియా లాంటి టీడీపీ ఎస్సీ లను అతికిరాతకంగా చంపించింది కాసు మహేష్ రెడ్డి అని స్పష్టంగా చెప్పారు. దళితులకు మేనమామ అని చెప్పి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత డాక్టర్ సుధాకర్, దుగ్గిరాల కరుణాకర్, డాక్టర్ అచ్చన్న, రేపల్లె రైల్వే స్టేషన్ లో దళిత మహిళపై అత్యాచారం లాంటి ఘోరాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లోనే రికార్డు స్థాయిలో నమోదయాయని వాపోయారు. త్వరలో రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని వైసీపీ నాయకులు కులాల మధ్య మతాలు మధ్య చిచ్చుపెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతూ ఎన్నికల సమయంలో భయభ్రాంతులకు గురి చేయాలనే ఆలోచనలో ఉన్నారని చెప్పారు. మీరు ఎన్ని ఆటంకాలు సృష్టించిన స్థానిక సంస్థల ఎలక్షన్లలో భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వం గెలుపొందుంతున్నదని అన్నారు. నూతన ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో డివిఎంసి సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 6)

ఇటీవల పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జగదీష్ అదహళ్లిని మంగళవారం పల్నాడు జిల్లా నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయం నందు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో ఘనంగా సత్కరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి వారు ఆయనకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుకుమూడి ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా జగదీష్ అదాహళ్లి బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని ఆయన జిల్లాలోని శాంతిభద్రతలు, పరిరక్షణ ప్రజలు భద్రత, బలహీనవర్గాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని, దళితులకు, మహిళలకు, రక్షణ, వారి సమస్యల పట్ల శ్రద్ధ చూపాలని, జిల్లాలో గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని, జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలను ముందుగా గుర్తించి గ్రామాలలో గొడవలు జరగకుండా ముందస్తు వికేటింగ్ ఏర్పాటు చేసి శాంతి భద్రతలను కాపాడాలని, స్కూల్స్ కాలేజీల వద్ద పోలీసువారి నిఘా ఏర్పాటు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, జిల్లాలోని అన్ని గ్రామాలలో పౌరహక్కులపై, చట్టాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలని వారు ఎస్పీని కోరారు. జిల్లాలోని పలు సమస్యలపై వారు ఎస్పీ వినతి పత్రాన్ని అందజేశారు. డివిఎంసి సభ్యులు ప్రజా సంఘ నాయకులు ఇచ్చిన విజ్ఞాపన పత్రాన్ని ఆయన క్షుణ్ణంగా చదివి సమస్యల పరిషకారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారని వారు అన్నారు. అలాగే జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికలు పట్ల ప్రజల అభిప్రాయాలు ఏ విధంగా ఉన్నాయని ఎస్పీ వారిని అడిగి తెలుసుకున్నారు. నూతన ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ (బాండెడ్ లేబర్) చింతపల్లి లాజర్ బాబు, శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ భవన నిర్మాణక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యరసాని జక్రయ్య, పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు షేక్ జహీరాబీ, తదితరులు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

వందకు వంద కూటమికే... బాబు పవన్ టార్గెట్!

మరో బ్లాక్ బస్టర్ పొలిటికల్ హిట్ గా చంద్రబాబు పవన్ ల కాంబో నిలిచి పోతుందని అంటున్నారు.

ఉత్కంఠకు తెర :ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల గురించిన వార్తలు మొదలైన దగ్గర నుంచి టీడీపీ జనసేనల మధ్య సీట్ల సర్దుబాటు ఎలా జరుగుతుంది, ఏ విధంగా ముందుకు సాగుతారు అన్నది చర్చకు వస్తూనే ఉంది. ఎందుకంటే జనసేన ఈసారి ముప్పయి శాతానికి తక్కువ లేకుండా సీట్లు తీసుకోవాలని అనుకుంది. దాంతో జనసేన ఏ విధంగా కోరబోతోంది, టీడీపీ రియాక్షన్ ఏమిటి అన్నది అయితే ఆ రెండు పార్టీలలోనే కాదు ఏపీ రాజకీయాల్లోనే ఉత్కంఠగా మారింది. ఇక మంగళవారం అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమావేశం అయ్యారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం సుమారు రెండు గంటలపాటు సాగింది. అంతా సాఫీగానే సాగింది అని అంటున్నారు. ఇక బాబు ఇంటికి వచ్చిన పవన్ కి మంత్రి నారా లోకేష్ ఆత్మీయ స్వాగతం పలికారు.

బలమున్న చోట పోటీ :స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానం గురించి నిర్వహించిన సమావేశంలో భాగంగా సీట్ల సర్దుబాటు విషయం కూడా ప్రస్తావనకు వచ్చింది. పార్టీలతో కాదు కూటమిగా ముందుకు పోవాలని నిర్ణయించారు అని అంటున్నారు. బలం ఉన్న చోట పోటీకి మిత్రులు దిగాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు అని అంటున్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సుదీర్ఘ చర్చ జరిగింది అని భోగట్టా. అలాగే టీడీపీ, జనసేన పార్టీల మధ్య సమన్వయానికి కమిటీ ఏర్పాటుకు యోచన చేయడంతో పాటు బలమున్న చోట మిత్రపక్షాలు పోటీ చేసేలా బాబు పవన్ అంగీకారానికి వచ్చారని చెబుతున్నారు.

సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ :ఎవరు ఎక్కడ పోటీ చేశారన్నది ముఖ్యం కాదు, సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించడమే ముఖ్యమని కూటమి పార్టీలు తీర్మానించాయని చెబుతున్నారు. అందుకే టీడీపీ-జనసేన మధ్య సమన్వయం కోసం జాయింట్ మెకానిజం ఏర్పాటు చేయాలని చూస్తున్నారు. ఆ విధంగా కూటమి ఐక్యతపై క్యాడర్‌కి స్పష్టమైన సందేశం ఇవ్వాలని సైతం నిర్ణయించారని అంటున్నారు. మొత్తానికి కూటమి పూర్తి బలంతో అంతకంటే ఐక్యతతో ముందుకు వస్తోంది. మరి కూటమిని ఢీ కొట్టేందుకు వైసీపీ ఏ విధంగా వ్యూహ రచన చేస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి.. నేతలకు కీలక సూచనలు

లేదని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను పల్లా శ్రీనివాసరావు సేకరించారు.ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడిన ఆయన, వ్యక్తిగత విమర్శలకు లోనుకాకుండా పార్టీ క్రమశిక్షణను, ఐక్యతను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం: రామ్మోహన్ నాయుడు

విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జఠిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు.మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు.. అతి కొద్దిమంది నేతల్లో మోదీ ఒకరు!

నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు.భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు.

దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు.అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం గమనార్హం.

100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు.

చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

కాంగ్రెస్ సహా 'ఇండియా' కూటమి నిరసనపై స్పందించిన ఎన్నికల సంఘం

నీతి ఆయోగ్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ పోలీసు బారికేడ్లను దాటుకుని ఆల్ ఇండియా రేడియో ప్రాంగణంలోకి వెళ్లి, అక్కడే సుమారు కొన్ని గంటల పాటు గడిపారు.ఈ పరిణామాలపై ఎన్నికల సంఘం అధికారులు స్పందించారు. మంగళవారం తమతో భేటీ కోసం ఏ రాజకీయ పార్టీ కూడా ముందుగా అపాయింట్‌మెంట్ కోరలేదని వారు తెలిపారు. రాహుల్ గాంధీ నేతృత్వంలోని బృందం వినతిపత్రం సమర్పించేందుకు వస్తున్నట్లు సాయంత్రం నాలుగు గంటల సమయంలో సమాచారం అందిందని, అయితే నిబంధనల ప్రకారం అధికారికంగా ఎలాంటి ముందస్తు అభ్యర్థన అందలేదని ఈసీ వర్గాలు వెల్లడించాయి.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)లో అవకతవకలు జరిగాయని, ఎన్నికల సంఘంలో అంతర్గత విభేదాలు ఉన్నాయని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఈ నిరసన చేపట్టాయి. ర్యాలీని అడ్డుకున్న పోలీసులు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓబ్రెయిన్ సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు.. రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు.రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

గ్రామీణ ప్రజలకు మరింత చేరువగా ఆధునిక వైద్య సేవలు ప్రకాశం జిల్లాలో తొలి విడతగా 14 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 6)



ప్రకాశం జిల్లాలో గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు) కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రస్థాయిలో లి2006 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు)లిను గౌరవనీయ రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ప్రకాశం జిల్లా పీజీఆర్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవనీయ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, జిల్లాలో తొలి విడతగా 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావడానికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రజల ఇంటి ముంగిటకే ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను సద్వినియోగం చేసుకొని, అందుబాటులో ఉన్న వైద్య సేవలను పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తొలి విడతగా 14 కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆరోగ్య మందిర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అనగా బీఎస్సీ నర్సింగ్ క్వాలిఫికేషన్ తోను ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సేవలు అందిస్తారని వారు తెలిపారు. వీరు మాతాజీ సంరక్షణ సేవలు వ్యాధినిరోధక టీకాలు బిపి షుగర్ థైరాయిడ్, దీర్ఘకాలిక వ్యాధులు మరియు క్యాన్సర్ వంటి వాటికి మానసిక సంబంధ వ్యాధులకు రిఫరల్ సేవలు చికిత్సలు అందిస్తారని యోగ వంటినైపుణ్యాలను సైతం ప్రజలకు నేర్పిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, ప్రోగ్రాం అధికారులు బి శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎస్ కె నబి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎన్‌హెచ్ఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి సుబ్బలక్ష్మి, ప్రకాశం జిల్లా సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి సుమన, కందుకూరు డివిజన్ ఈఈ, కొండేపి డివిజన్ ఇంజనీర్ జై బాబు, ఒంగోలు ఏకేవీ ప్రసాద్, ఒంగోలు జేఈ ఎన్ రామ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బి నరసింహారావు, డిప్యూటీ డెమో కెపే రాజు, ప్రోగ్రాం అధికారులు, ఎపిడమిక్ సెక్షన్ పర్యవేక్షకులు ఎం మోహన్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
తెలుగు
ప్రతి వార్త తెలుగు వైపు
తెలుగు దినపత్రిక
07.10.26 బుధవారం

వక్ఫ్ బోర్డు ఆస్తుల్లో అవినీతి, అక్రమాలకు పాల్పడిన
షుకూర్ కు ఖురాన్ పై ప్రమాణం చేసే అర్హత లేదు
మీడియా సమావేశంలో ముల్లా షరీఫ్



(షణ్ముఖ తెలుగు, పొదిలి, అక్టోబర్ 6)

పొదిలి పట్టణంలో పెద్ద మసీదు చిన్న మసీదు వక్ఫ్ బోర్డ్ భూములను అవినీతి ఆక్రమాలతో అన్యాక్రాంతం చేసిన ప్రస్తుత అధ్యక్షుడు ముల్లా షుకూర్ కు ఖురాన్ పట్టుకొని ప్రమాణం చేసే అర్హత ఏ మాత్రం లేదని స్థానిక ముస్లిం సంఘం నాయకులు ధ్వజమెత్తారు. ఆ సంఘం నాయకులు మంగళవారం స్థాయంత్రం ముల్లా షరీఫ్ స్థానిక పెద్ద మసీదులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1998లో మాజీ మంత్రి కాటూరి నారాయణస్వామి, లాల్ జాన్ భాషల ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు కమిటీ ఏర్పాటులో హుస్సేన్ సా, నేను, మహబూబ్ బాషాలతో పాటు ముల్లా షుకూర్‌ను జాయింట్ సెక్రెటరీగా నియమించుకున్నామన్నారు. 2006లో అధ్యక్షుడు హుస్సేన్ సా చనిపోగా 2007లో షుకూర్ అధ్యక్షునిగా ఏర్పాటు చేసుకోగా అప్పటినుండి అతను ఇష్టారాజ్యంగా పెద్ద ఎత్తున ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. 2008లో వక్ఫ్ బోర్డు అధికారులకు ఇన్స్పెక్టర్లకు లంచాలు ఇచ్చి తమ పేర్లు తొలగించి అతనికి ఇష్టమైన ఐదుగురు పేర్లను ఎంచుకొని అందులో చేర్చారని అప్పటినుంచి లక్షల విలువైన భూములను బినామీల పేరుతో లీజు రాయించుకుని ఆక్రమాలకు పాల్పడ్డారన్నారు. 2017 నాటికి మరింత ఆక్రమణలు పెరుగుతూ ఉండడం, పొదిలి – ఒంగోలు రోడ్డులో మర్రిపూడి రోడ్డు ఎదురుగా వక్ఫ్ భూముల్లో వే బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్న సమయంలో అడ్డుకున్న ఎటువంటి ప్రయోజనం లేకపోగా కమిటీ రద్దుకు ప్రయత్నించామన్నారు. అప్పట్లో వక్ఫ్ బోర్డు అధికారులకు పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చి కోర్టు ద్వారా స్టే తెచ్చి నేటికీ పదవిలో కొనసాగుతున్నారన్నారు. ఆ కమిటీలను సభ్యులు కూడా పెద్ద ఎత్తున వ్యక్తిగతంగా ఆస్తులు సంపాదించుకునేందుకు వక్ఫ్ భూములను వాడుకున్నారన్నారు. నకిలీ రసీదులు తయారుచేసి పొలం పేరుతో రైతులకు లీజుకు ఇచ్చి వాటిలో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారన్నారు. అధ్యక్షుడు సుకూర్ వియ్యపురాలికి మూడు ఎకరాలు 35 సంవత్సరాలకు నకిలీ పేరుతో లీజుకి ఇచ్చి అందులో అంజిరెడ్డి అనే వ్యక్తికి అద్దికిచ్చారని ఇక్కడ లక్షల రూపాయల సొమ్మంతా అధ్యక్షుడు జేబులోకి పోయిందన్నారు. 17 నుంచి 20 ఎకరాల ఆక్రమణలు అవినీతి పాల్పడుతూ సుమారు రెండు కోట్ల రూపాయల అక్రమ సంపాదనకు పాల్పడి పెద్ద మసీదు నిర్వహణ బాధ్యతలు గాలికి వదిలేసిన ప్రస్తుత అధ్యక్షుడు సుఖూర్, ఖురాన్ పట్టుకొని ప్రమాణం చేస్తాననడం ముస్లిం సమాజానికి దౌర్భాగ్యం అన్నారు. రాజీనామా చేశాను లెక్కలు అడిగే హక్కు లేదనే షుకూర్ బాధ్యతారాహిత్య మాటలు తన 19 సంవత్సరాల అధ్యక్ష పదవి కాలానికి జవాబుదారీ తనం లేదన్నారు. రాజీనామా చేసినట్లు నాటకం ఆడుతున్న నీ రాజీనామా అధికారులు ఆమోదించలేదని గుర్తించాలన్నారు. అధ్యక్షుడిగా కొనసాగిన 19 సంవత్సరాల లెక్క చెప్పాల్సిందని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆక్రమణలకు ముందు, ఆక్రమణ తర్వాత సుకుర్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆక్రమణలను శాటిలైట్ చిత్రాలతో ప్రదర్శించారు. పొదిలి పట్టణ టిడిపి అధ్యక్షులు ముల్లా కుర్దుష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఇళ్ల స్థలాలు లేక అవస్థలు పడుతూ 20 మంది పేదలు రెండు సెంట్లు చొప్పున వర్షపాతం భూముల్లో గుడిసెలు వేసుకుంటే వారి పై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పెట్టిన అధ్యక్షుడు లక్షలాది రూపాయల విలువైన ఆస్తులు ఈ కమిటీ సభ్యులు ఆక్రమించుకుంటే అవినీతి కనపడలేదా అని ప్రశ్నించారు. అధ్యక్షుడిగా బాధ్యతాయుతంగా, గౌరవంగా తాను చేసిన తప్పు ఒప్పులను తెలియజేస్తూ ముస్లిం సమాజానికి జవాబుదారీగా సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఒంగోలులో శివ గాయత్రి మిల్క్ డెయిరీ అండ్ నెయ్యి
కల్తీ నెయ్యి తయారీ కేంద్రం పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు దాడి
170 కిలోల కల్తీ నెయ్యి గుర్తింపు
రూ.20 లక్షల విలువైన సరుకు సీజ్

(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 6)

ఒంగోలు నగరంలోని నాగేంద్రనగర్ 2వ లైన్‌లో కల్తీ నెయ్యి తయారు చేస్తున్న కేంద్రం పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ, ▶4లో

రాజకీయ కక్షపూరిత సంస్కృతి మాది కాదు
కక్షపూరిత రాజకీయం చేస్తే ఒక్కరు కూడా బయట తిరగరు
వైసీపీ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు
అభివృద్ధి చేసే వారి పై బురద జల్లితే అది మీ పైనే పడుతుంది
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్



(షణ్ముఖ తెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)

ఇటీవల కొంతమంది వైసీపీ నేతలు ఎలా పడితే అలా మాట్లాడుతున్నారని, అభివృద్ధి చేసి మాట్లాడితే బాగుంటుందని సూచించారు. కొత్తపట్నం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు మీడియాతో మాట్లాడుతూ రాజకీయ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నామంటూ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. అలా ఆలోచిస్తే ఎవరూ బయట తిరగరు...అలాంటి రాజకీయ సంస్కృతి తమది కాదని.. ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. బీరంగుంట గ్రామంలో రొయ్యల చెరువుల వ్యవహారంపై ప్రజలు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా.. కలెక్టర్ విచారణ చేసి నిగ్గు తేల్చారని తెలిపారు. దీనిపై తమపై బురద జల్లడం సరికాదన్నారు. "చేతనైతే ఆ గ్రామానికి మంచినీరు అందించి మీ నిజ స్వరూపం చూపించండి" అంటూ వ్యాఖ్యానించారు. "అభివృద్ధి చేసే వారిపై బురద జల్లితే అది మీపైనే పడుతుంది" అని దామచర్ల ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా అబద్ధాలు మాట్లాడటం మానుకోవాలని సూచించారు. ఇక ఒంగోలు నగర 150 సంవత్సరాల వేడుకలపై వస్తున్న విమర్శలపైనా స్పందించిన దామచర్ల కార్యక్రమానికి సంబంధించిన అన్ని లెక్కలు సిద్ధం చేస్తున్నామని, అఖిలపక్ష సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

విజయవాడ ఉత్సవ్ 2026కు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌కు ఆహ్వానం



(షణ్ముఖ తెలుగు, విజయవాడ, అక్టోబర్ 6)

అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ 2026కు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు, తమిళనాడు ముఖ్యమంత్రి టి ఎస్ జోసెఫ్ విజయ్‌ని చెన్నైలోని ఆయన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు మర్యాదపూర్వకంగా ▶4లో

రూ..4.5 కోట్లతో 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం
గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం
జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 6)

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లాలో రూ.4.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ప్రారంభించారు.



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 6)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయటంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో వీటికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం ▶4లో

యాగం ముగిసింది....వర్షం కురిసింది....!
వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి
ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ తెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 6)

వరుణ యాగం ముగిసింది....వర్షం కురిసింది. ఇది ఎక్కడో కాదు వరుణదేవుడు కరుణించి ఒంగోలులో వర్షం కురిపించాడు. వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆకాంక్షించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని శివాలయం, విష్ణులయాలలో ఘటాభిషేకం వరుణ యాగం నిర్వహించాలన్న సంకల్పంతో ఒంగోలు కేశవస్వామిపేట లోని ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో వరుణ యాగాన్ని, వరుణజపాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భగవంతుని దివ్యమైన ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ గద్దె అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని ప్రముఖమైన దేవాలయాలలో ఘటాభిషేకం, వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. శాస్త్రోక్తంగా వేద పండితులు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో వరుణ జపం, వరుణ యాగం ▶4లో





ఒంగోలులో శివ గాయత్రి మిల్క్ డెయిరీ అండ్ నెయ్యి







లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. నాగేంద్రనగర్‌లోని శివ గాయత్రి మిల్క్ డెయిరీ అండ్ నెయ్యి ప్రిపరేషన్ సెంటర్లో తనిఖీలు నిర్వహించగా సుమారు 170 కిలోల కల్తీ నెయ్యి గుర్తించారు. ఇందులో 95 కిలోల వెన్న, 75 కిలోల రుచి గోల్డ్ పామాయిల్, 4 కిలోల వనస్పతి, హానికర రసాయనాలను ఉపయోగించి నెయ్యి తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తయారు చేసిన కల్తీ నెయ్యిని హోటళ్లు, మెస్‌లు, బిర్యానీ హోటళ్లు, హోల్‌సేల్ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నెలకు సుమారు 3,000 కిలోల నెయ్యిని రూ.12.80 లక్షల విలువతో విక్రయిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కల్తీ నెయ్యి తయారీకి ఉపయోగిస్తున్న సుమారు రూ.20 లక్షల విలువైన సరుకును అధికారులు సీజ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నెయ్యి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం చెన్నైలోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పంపించారు. కల్తీ నెయ్యి తయారు చేసి విక్రయిస్తున్న వారిపై ఎస్సెంటిల్ కామడిటీస్ యాక్ట్ , 1955లోని సెక్షన్ 6-ూతో పాటు ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేశారు. లీగల్ మెట్రాలజీ అధికారులు కూడా ఐదు కేసులు నమోదు చేశారు. కల్తీ నెయ్యిని విక్రయించే సంస్థలపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఎలాంటి ఆహార పదార్థాల్లోనైనా కల్తీకి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ కక్షపూరిత సంస్కృతి మాది కాదు

"30 సంవత్సరాల రాజకీయ జీవితం ఉంటే.. గత ఐదేళ్లలో అభివృద్ధి ఎందుకు చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు. ఇకనైనా ప్రజలకు ఏం కావాలో ఆలోచించి మంచి కార్యక్రమాలతో ముందుకు రావాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని, కల్లబొల్లి మాటలు చెబితే ప్రజలు తిరస్కరిస్తారని దామచర్ల హితవు పలికారు. ఇప్పటికే మిమ్మల్ని ప్రజలు దూరం పెట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మిమ్మల్ని మరో సారి దూరం పెడతారన్నారు.

విజయవాడ ఉత్సవ్ 2026కు తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్‌కు ఆహ్వానం

కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, అమలాపురం ఎంపి జి ఎం సి హరీష్ బాలయోగి, విజయవాడ ఉత్సవ్ కమిటీ చైర్మన్ కె మురళి కలిసి తమిళనాడు ముఖ్యమంత్రి టి ఎస్ జోసెఫ్ విజయ్‌కి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. విజయవాడ ఉత్సవ్ 2026కు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తమిళనాడు ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి



అధికారులతో సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజా వేదిక, అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి సంబంధించిన సభా స్థలాలలో పట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, మరుగుదొడ్లు, వినపిలకు ఆహ్వానాలు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి చెప్పారు. దీని పై కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లపై వివిధ శాఖలకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దీని కోసం ఆర్డిఓ ను సమన్వయ అధికారిగా నియమించామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

యాగం ముగిసింది....వర్షం కురిసింది....!





నిర్వహించినట్లు తెలిపారు. ఈ వరుణ యాగం పూర్తయిన కొద్దిసేపటికి ఒంగోలు నగరంలో వర్షం కురిసింది. ఈ కార్యక్రమంలో ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రావెళ్ళ శివశంకర్, దేవాలయాల ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి వేణుగోపాలరావు, శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ తూము సుబ్బారావు, కొప్పురావూరి సురేష్, నగర పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, మాజీ కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, శ్రీ కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ కామరాజుగడ్డ కుసుమకుమారి, రావుల పద్మజ, ఆళ్ల వెంకటరత్నం, సుజాత, తూము రాజేష్, పాలపర్తి లక్ష్మీనారాయణ, పప్పు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.









గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ ప్రతి 2,500 మందికి ఒక ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 6)
గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను విస్తరిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 'ఆరోగ్యం పరమం ధనం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుడివాడ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 165 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లను వర్చువల్‌గా ప్రారంభించారు. కడప జిల్లాలో జమ్మలమడుగు డివిజన్‌లోని దేవగుడి-2, బొమ్మేపల్లి, పెద్ద దండ్లూరు, దొరసానిపల్లి, కడప డివిజన్‌లోని చీమలపెంటలోని ఐదు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కలెక్టరేట్ నుంచి అధికారులు, వైద్య సిబ్బంది వర్చువల్‌గా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ మాట్లాడుతూ ప్రతి 2,500 మంది జనాభాకు ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో కేంద్రంలో 104 రకాల మందులు, 14 రకాల వైద్య పరీక్షలు, 71 రకాల వైద్య పరికరాలతో సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మాతా శిశు ఆరోగ్యం, టీకాలు, సంక్రమణ, అసంక్రమిత వ్యాధుల నివారణ తదితర 12 రకాల ఆరోగ్య సేవలు అందించనున్నట్లు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ మద్దయ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 40 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఐదు కేంద్రాలను ప్రారంభించామని, మిగిలిన 35 కేంద్రాలను డిసెంబర్ 2026 నాటికి అన్ని సౌకర్యాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రూ..4.5 కోట్లతో 13 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం



రాష్ట్రవ్యాప్తంగా 265 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కాపురం కలెక్టరేట్‌లో నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం తెదేపా ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గ్రామ స్థాయిలోనే ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తగ్గించవచ్చన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా సాధారణ వ్యాధులకు వైద్య సేవలు, అవసరమైన మందుల పంపిణీ, ప్రాథమిక పరీక్షలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఆరోగ్య సేవలు అందించడంతో పాటు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు స్నేహపూర్వకంగా సేవలు అందించాలని, క్లినిక్‌ల నిర్వహణ, పరిశుభ్రత, మందుల లభ్యతపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఎంహెచ్ఓ మనస్సే, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పల్లెపాలెంను నిర్వాసిత గ్రామంగా గుర్తించాలి

పునరావాస, పునర్నిర్మాణ (ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ అమలు చేయాలి

రామయపట్నం పోర్టును కార్పొరేట్ శక్తులకు

అక్రమంగా అప్పగిస్తూ వేసిన టెండర్లను రద్దు చేయాలి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 6)

రామయపట్నం పోర్టు నిర్మాణం వలన సముద్రం ముందుకు వచ్చి రామాయపట్నం పల్లెపాలెం ముంపు గురవుతున్నందున రామాయపట్నం పల్లెపాలాన్ని నిర్వాసితక్రమంగా గుర్తించి పునరావాస, పునర్నిర్మాణం (ఆర్‌అండ్‌ఆర్) ప్యాకేజీ అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రామాయపట్నం పల్లెపాలెంను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం ప్రతినిధి బృందం రామాయపట్నం పల్లెపాలెం సందర్శించింది. కోతకు గురైన సముద్ర తీరాన్ని, కొట్టుకుపోయిన మూడు చేపల చెరువులను పరిశీలించారు. అనంతరం పల్లెపాలెం ప్రజలను ఉద్దేశించి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి ఎస్ సాగర్ మాట్లాడుతూ ప్రజల ధనంతో నిర్మించిన రామాయపట్నం పోర్టును అత్యంత దుర్మార్గంగా ప్రైవేటీకరించి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కూటమి ప్రభుత్వం నిర్వాసిత గ్రామాలను గుర్తించడంలో కూడా అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రామాయపట్నం పల్లెపాలెం తీరంలోని సముద్రం కోతకు గురైందన్నారు. పల్లెపాలెం ఆనుకుని ఉన్న మూడు చేపల చెరువులు కూడా ధ్వంసం అయ్యాయి. పల్లెపాలెం మొత్తం కూడా ముంపు గురయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ నేపథ్యంలో పల్లెపాలెంను రామాయపట్నం పోర్టు నిర్వాసిత గ్రామంగా గుర్తించి పల్లెపాలెంనకు భూ సేకరణ చట్టం 2013 ప్రకారం (పునరావాస, పునరాణం) ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇంకా అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు రూ.3959.9 కోట్ల ప్రజాధనంతో నిర్మించారు. 80 శాతం నిర్మాణం కూడా పూర్తయిందని, వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమై లాభాలు వచ్చే దశలో రామయపట్నం పోర్టు నిర్వహణను 50 సంవత్సరాలు ప్రైవేట్ లీజుకు ఇవ్వాలని అక్టోబర్ 5వ తేదీన టెండర్లు ఆహ్వానించి కార్పొరేట్ శక్తులకు అప్పగించారన్నారు. ఈ టెండర్లను రద్దుచేసి ప్రభుత్వమే రామయపట్నం పోర్టును నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, రాజారావు, వెంకట్ రత్నం, తదితరులు పాల్గొన్నారు.

వరుణ దేవుని యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 6)

కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం దేశంలో, రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు సరిగా లేదని, వర్షాలు సరిగా పడటంలేదని రాష్ట్రంలోని 175 దేవాదాయ, ధర్మాదాయ ఆలయాలలో వరుణ దేవుని యాగం నిర్వహిస్తున్నట్లు, అందులో భాగంగా గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాల నాగేశ్వరస్వామి దేవస్థానం నందు వరుణ దేవుని యాగం నందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రత్యేక పూజలు, యాగ కార్యక్రమంలో పాల్గొని వర్షాలు సంవృద్ధిగా కురవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశవ్యాప్తం గా ఎల్‌నినో ప్రభావంతో అత్యంత తీవ్ర రూపం దాల్చిన పరిస్థితి. దీని నుండి మన రాష్ట్రం వర్షాలు సక్రమంగా పడి సుభిక్షంగా ఉండాల ని మన గిద్దలూరు నియోజకవర్గంలో కూడా వర్షాలు పూర్తిస్థాయి లో పడి ఈ ప్రాంతం కూడా సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఆదేశానుసారం శ్రీ పాతాళ నాగేశ్వ రావు దేవాలయంలో వరుణ యాగంలో పాల్గొన్నారు. ఈ దేవాల యంలోని శివపార్వతుల ఆశీస్సులతో మా భక్తి శ్రద్ధ పూజలతో తప్పకుండా వరుణదేవుడు కరుణించి వర్షాలు సంవృద్ధిగా పడాలని రాష్ట్రమంతా, నియోజకవర్గంలో వర్షాలు పడి సుభిక్షంగా ఉండి ఏలినో ప్రభావం నుండి రైతులు ప్రజలు అందరూ సంతోష ంగా ఉండాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రముఖులు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు ఈ వరుణ దేవుని యాగంలో పాల్గొన్నారు.

సంవృద్ధిగా వర్షాలు కురవాలని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో వరుణ యాగం నిర్వహించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల దంపతులు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 6)

మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో లోక కల్యాణార్థం, సకాలంలో సంవృద్ధిగా వర్షాలు కురవాలని, మార్కాపురం జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ నేడు వరుణ యాగం, వరుణ జపం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విశేష పూజా కార్యక్రమాల్లో మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా సతీ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా హోమాలు, జపాలు జరిగాయి. యాగశాలలో జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు తొలగి, సకాలంలో రుతుపవనాలు అనుకూలించి పాడిపంటలతో మార్కాపురం నియోజకవర్గం, కొత్తగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా సస్యశ్యామలం కావాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరి పై లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, రైతాంగం సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వైఎస్సార్ పార్టీలో చేరిన ఏడో వార్డు జనతా భాష





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 6)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన షేక్ మహబూబ్ బాషా (జనతా భాష) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మైదుకూరులోని వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికి పార్టీ కండువా కప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శెట్టిపల్లె రఘురామిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు మూలే భరత్ కుమార్‌రెడ్డి, షరీఫ్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు దస్తగిరి, జమాల్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాబు చాన్, ఆరో వార్డు షరీఫ్, ఖాదర్ బాషా, ట్రాక్టర్ గౌస్, స్టేట్ సోషల్ మీడియా జాయింట్ సెక్రెటరీ గోవిందు, రవి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వరుణ యాగం నిర్వహిస్తున్న టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 6)

రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాల ని రైతన్నలు సుభిక్షంగా ఉండాలని ప్రజలకు సాగునీరు, తాగునీటికి ఎలాంటి కొరత లేకుండా ఆంధ్రప్రదేశ్ సస్యశ్యామలంగా ఉండాలనే మహోన్నత సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వరుణ యాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. త్రిపురాంతకం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీ త్రిపురాంతాకేశ్వర స్వామి మరియు శ్రీమద్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో వరుణ యాగం పూజా ధర్మకర్తల మండలి చైర్మన్ మోటకట్ల శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈవో అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు వరుణ యాగంలో పాల్గొని వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథ శాస్త్రి, ప్రసాద శర్మ ఆలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు మేకల వలరాజు, డిసిసి అధ్యక్షులు దేవినేని సెలమయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్ చౌదరి అలియాస్ చంటి, రాజుపాలెం మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన జీవనం



(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, అక్టోబర్ 6)

ఇంకొల్లు: పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఇంకొల్లు ప్రాజెక్టు పావులూరు సెక్టార్ పరిధిలోని ఇంకొల్లు-13 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ కె వాణి మాట్లాడుతూ ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషక విలువలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. మునగాకు పొడిని రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని, ఉప్పు, చక్కెరతో పాటు జంక్‌ఫుడ్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ఇంట్లో తయారుచేసిన ఆహార పదార్థాలను వేడిగా తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని వివరించారు. కార్యక్రమంలో కేంద్ర పరిధిలోని గర్భిణులు, బాలింతలు, ఏడు నెలల నుంచి ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్త జి కస్తూరి, హెల్పర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

డిగ్రీ ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తుల

సమర్పణ గడువు అక్టోబర్ 13 వరకు పొడిగింపు

ఓపెన్ వర్సిటీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)

ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పాటైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును అక్టోబర్ 13 వరకు పొడిగించినట్లు ఓపెన్ వర్సిటీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, సిఎస్ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు వెల్లడించారు. బి ఏ (హిస్టరీ పాలిటిక్స్ ఎకనామిక్స్), బి ఏ (సోషియాలజీ పాలిటిక్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎస్సీ (మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ), బిఎస్సి (మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ కంప్యూటర్ అప్లికేషన్స్) గ్రూపులతోపాటు నూతనంగా బిఎల్ఐఎస్సి లైబ్రరీ సైన్స్ కోర్సులో కూడా ప్రవేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీలో ప్రవేశానికి అభ్యర్థులు పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ లేదా పాలిటెక్నిక్ డిప్లమా లేదా రెండు సంవత్సరాల ఐటిఐ కోర్స్ లేదా ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల కోర్సు ఏదైనా తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు. డిగ్రీ పూర్తయిన అభ్యర్థులు ఒక సంవత్సరం కాల పరిమితి కలిగిన బిఎల్ఐఎస్సి లైబ్రరీ సైన్స్ కోర్సులో చేరేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లతోపాటు కుల దృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో మొదలైన వాటితో ఒంగోలు సిఎస్ఆర్ శర్మ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం శర్మ కళాశాల స్టడీ సెంటర్‌లోనే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 7382929613 లేదా 8897267776 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మెల్యే ఇంటూరికి బ్రహ్మరథం పట్టిన అమ్మవారిపాలెం

రూ.1.97 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నాగేశ్వరరావు

రూ.13.5 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం

స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచుకుంటామని ఎమ్మెల్యే ధీమా

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 6)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను గెలుచుకుంటామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ రెండున్నర ఏళ్లలో వందల కోట్లతో తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం నుంచి రాజుగారి చింతలపాలెం వరకు, పల్లె పండుగ 3.0 కింద 1.97 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. 13.5 లక్షలతో కొత్తగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గుర్రంపై ఊరేగిస్తూ గ్రామంలోకి తీసుకు వెళ్లారు. సన్నాయి, బ్యాండు మేళాల నడుమ గజమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో గ్రామాల మధ్య లింకురోడ్లుకు తొలి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నామని నాగేశ్వరరావు చెప్పారు. పల్లె పండుగ 1,2 ద్వారా సిసి రోడ్ల నిర్మాణాలు భారీగా జరిగాయన్నారు. శి ఇండోసోల్, బిపిసిఎల్ పరిశ్రమల ద్వారా చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అమ్మవారిపాలెం చెరువును 20 లక్షలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామ సమీపంలోని ఎలికేరుపై ఏడాదిలో బ్రిడ్జిలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీ వాసులకు త్వరలో ఇళ్లపట్టాలు ఇస్తామని, గ్రామంలో మూడు బోర్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రీ సర్వే ద్వారా గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్ని తొలగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ టిడిపి అధ్యక్షుడు ముప్పా వీరశేఖర్, క్లస్టర్ ఇన్చార్జిలు చిత్తారి మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు నరాల మాలకొండారెడ్డి, దామా వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఇ మాలకొండయ్య, మాజీ ఎంపీపీ ఏసుదాసు, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, వెంకయ్య, మేకల మాల్యాద్రి, వేణు, రాఘవులు, మద్దసాని కృష్ణ, రమణమ్మ, పద్మ, సుమతి, తదితరులు పాల్గొన్నారు.











ఒక్క ఓటు..దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య శక్తి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 6)

ప్రజల ఓటు హక్కును పరిరక్షించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిన్నగంజాం మండల ఉపాధ్యక్షులు మేడికొండ సునీల్ అన్నారు. ఒక్క ఓటు కూడా దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య శక్తి అని, ప్రతి ఓటు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నమోదు కావడం, సక్రమంగా లెక్కించబడటం అత్యంత అవసరమన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరుగుదల, రాత్రివేళ పోలింగ్‌కు సంబంధించిన అంశాలపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఫారం-17ఏ, ఫారం-17సి, ఈవీఎంలు, ఓటర్ వెరిఫికేషన్ స్లిప్పులు, కౌంటింగ్ రికార్డులను స్వతంత్రంగా పరిశీలించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి అనుమానాలు, ఆరోపణలు వచ్చినా నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరగాలని, అక్రమాలు న్యాయపరంగా నిర్ధారణ అయితే బాధ్యులు ఎవరైనా ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల పారదర్శకత, జవాబుదారీతనంపై ప్రజల్లో ఉన్న సందేహాలకు ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై ప్రజల్లో వ్యక్తమవుతున్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత సంస్థలపై ఉందన్నారు. ప్రజలు తమ ప్రశ్నలను ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేస్తున్నప్పుడు వారికి స్పష్టమైన సమాచారం, సమాధానాలు అందించాలని కోరారు. ఎవరు గెలిచారు, ఎవరు ఓడిపోయారు అన్నదానికంటే ప్రతి పౌరుడి ఓటు నిజాయితీగా లెక్కించబడిందనే నమ్మకమే ముఖ్యం, ఒక్క ఓటు విలువను కూడా కాపాడటమే ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అని మేడికొండ సునీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

పోలీసుల దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని

రూ.7600 నగదు స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. మద్దిపాడు పోలీస్ స్టేషన్ దొడ్డవరం గ్రామ శివారు పొలాల్లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ చెంచయ్య, ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.7600 నగదు స్వాధీనం చేసుకున్నారు. వారి పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం మద్దిపాడు పోలీస్ స్టేషన్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించడం అయినది. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే, జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ 9121102113, పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

గ్రామాలలో సమస్యలు తలెత్తకుండా ప్రజల్ని చైతన్యం చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు

సమస్యలను ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు పల్లె నిద్ర ఓ శక్తివంతమైన వేదిక

సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం


ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాలను నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని, వివిధ నేరాలపై అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించారు. పల్లెనిద్రలో భాగంగా పోలీసు అధికారులు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని ప్రారంభ దశలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు. రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, వదంతులు మరియు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దని సూచించారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్, ఏపీకే ఫైల్ ఫ్రాడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత కాల్స్, లింకులను నమ్మవద్దని, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాల్లో ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సంబంధిత చట్టాలు, గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాల నివారణ, నిందితుల గుర్తింపులో సిసి టివి కెమెరాల ప్రాధాన్యతను వివరించి, ప్రతి ఒక్కరూ సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్ట విరుద్ధం. మద్యం మత్తులో వారు ఏదైనా నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కనుక శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 112 నంబర్లకు కాల్ చేసి అందించాలని, సమాచారం పంపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





రసూల్‌కు జన్మదిన శుభాకాంక్షలు







(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 6)

జిల్లా ముస్లిం మైనార్టీసెల్ టిడిపి అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ పట్టణంలో పలువురు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఉదయం నవీన్ ఛాయ్ నందు పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్‌కాలేషా ఆధ్వర్యంలో కార్యకర్తలు పాల్గొని ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌చార్జి వరికుంట్ల అనిల్ (పండు) ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు ఆయన ను స్వయంగా పరిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ దేవస్థానం ఛైర్మన్ ముని శ్రీనివాసులు, మహమ్మద్, ఖాదర్ భాష, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, ఏఎంసి డైరక్టర్ రోళ్ళ శ్రీను, నాయకులు తానికొండ వెంకట్రావు, షేక్ ఆర్ షబ్బీర్, రమేష్, సుబ్బయ్య, ఐకాన్ స్టార్ నిరంజన్ తదితరులు పాల్గొని రసూల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

7న మెగా వైద్య శిబిరం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 6)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిస్వార్థ ప్రజాసేవను పురస్కరించుకొని, కుటుంబ సంక్షేమ మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్-2026" లో భాగంగా కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి తెలిపారు. అక్టోబర్ 7వ తేదీ బుధవారం ఉదయం 9:00 గంటలకు కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు. ఈ వైద్య శిబిరంలో కందుకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అవసరమైన వైద్యుల సలహాలు మరియు ఆరోగ్య పై అవగాహన తో పాటు ఎక్రే, ఈసీజీ, స్కానింగ్‌తో పాటు అనేక రకాల రక్తపరీక్షలు కూడా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, వ్యాధులను ముందస్తుగా గుర్తించేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని,ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్య శిబిరానికి హాజరై వైద్యుల సలహాలు పొందాలని కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి విజ్ఞప్తి చేశారు.

ప్రజల నమ్మకమే బలం.. పేదల ఆరోగ్యమే లక్ష్యం

ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్
504 మంది లబ్ధిదారులకు
రూ.3.6 కోట్ల విలువైన సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)

రికార్డు మెజార్టీతో ప్రజలు పట్టం కట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్నానని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు నియోజకవర్గంలోని పేదల ఆరోగ్యానికి కూడా అండగా నిలుస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గత రెండేళ్లలో ఏకంగా 2,450 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్ల 83 లక్షల ఆర్థిక సహాయం అందించగా, నేడు తాజాగా మరో 504 మంది లబ్ధిదారులకు రూ.3 కోట్ల 6 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం లబ్ధిదారులు, టీడీపీ శ్రేణులతో సందడిగా మారింది. సంతనూతలపాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. ఒంగోలులోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో నాలుగు మండలాలు సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు, నుంచి తరలివచ్చిన లబ్ధిదారులు, టీడీపీ శ్రేణులతో కిక్కిరిసిపోయింది. రికార్డు మెజార్టీతో గెలిపించిన ప్రజల కోసం.. తన శక్తికి మించి పనిచేస్తున్నానంటున్న ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్, ఇప్పుడు పేదల ఆరోగ్యానికి కూడా అండగా నిలుస్తూ అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. గడిచిన రెండేళ్లలో 2,450 మంది లబ్ధిదారులకు రూ.18 కోట్ల 83 లక్షలు అందించారు. తాజాగా మరో 504 కుటుంబాలకు రూ.3 కోట్ల 6 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కేవలం చెక్కులు అందించడంతో కార్యక్రమాన్ని ముగించకుండా ప్రతి లబ్ధిదారుడిని పేరుపేరునా పలకరిస్తూ.. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, ఆప్యాయంగా భరోసా కల్పించారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ లబ్ధిదారులతో పాటు వచ్చిన వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తూ వారిని ఆత్మీయంగా సాగనంపారు. అభివృద్ధి పనులతో నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే కాదు, ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని ఎమ్మెల్యే నిరూపించారు. రాబోయే రోజుల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు పేదవాడి ఆరోగ్యానికి అండగా ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసాగా నిలుస్తానని ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), అబ్బూరి శ్రీనివాసరావు, జయంతి బాబు, మద్దినేని హరిబాబు, తేళ్ల మనోజ్ కుమార్, ఉప్పుగుండూరు నాగేశ్వరరావుతో పాటు నాలుగు మండలాల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, టీడీపీ వివిధ విభాగాల నేతలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.











మాచర్లలో వరుణ యాగం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 6)

రాష్ట్ర, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని శ్రీలక్ష్మిచెన్నకేశవ స్వామి దేవాలయంలో జరిగినవరుణ యాగం, వరుణ జపం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డుచైర్మన్ కొమెరా అనంత రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన యాగం లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ మదర్ సాహెబ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెరా దుర్గారావు, దొడ్డ చందు, వార్డు అధ్యక్షుడు మణికంఠ, టిడిపి మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు,టిడిపి మాజీ కౌన్సిలర్ పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ జానీ భాష, పల్నాడు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజర్ మద్దిశెట్టి శాంతి, తదితరులు పాల్గొన్నారు.

దసరా వేడుకలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు
సిబ్బందికి ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ టివి కొండారెడ్డి సూచనలు



(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, అక్టోబర్ 6)

రానున్న దసరా పండుగ వేడుకలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వన్‌టౌన్ సీఐ టివి కొండారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో దసరా వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.పండుగ సందర్భంగా ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు భద్రతపై భరోసా కల్పించాలని సీఐ సూచించారు. దసరా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

వివిజిరామ్ జి సిబ్బంది సమస్యల పరిష్కారానికి వినతిపత్రం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, అక్టోబర్ 6)

పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో వివిజిరామ్‌జి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జేఏసి సూచనల మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని వివిజిరామ్ జి సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఏపిఓస్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ ఆంజనేయ రాజు, టిఏఎస్ అసోసియేషన్ అధ్యక్షులు కె వి నారాయణ, జెఈఓస్ అధ్యక్షులు కె సుధాకర్, జిల్లా జేఏసి సభ్యులు కె బాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పనిచేస్తున్న ఏపిఓస్, జెఈఓస్, టిఏఎస్, సిఓస్, బిఎఫ్‌టిస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

జనార్ధనస్వామి ఆలయంలో వరుణయాగం
పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 6)

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ ప్రభుత్వ ఆదేశాలతో కందుకూరులో మంగళవారం వరుణయాగం నిర్వహించారు. జనార్ధనస్వామి దేవాలయంలో జరిగిన యాగంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సహా బిజెపి, జనసేన నేతలు పాల్గొన్నారు. ముందుగా పండితులు, అధికారులు, ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. జనార్ధనస్వామి, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం యాగక్రతువు నిర్వహించారు. ద్రవ్యాలను హోమగుండంలో సమర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. దేవుళ్ళ చల్లని చూపుతో వర్షాలు బాగా కురవాలని, వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవో బైరాగి చౌదరి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నం భాస్కర్ రావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, వరప్రసాదరావు, భూషయ్య, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్, టిడిపి నాయకులు గుమ్మా శివ, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, సూర్యనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, కోటా కిషోర్, వాసు, రూబీ, రఫీ, జియావుద్దీన్, అహ్మద్, పసుపులేటి రమణయ్య, శివరామకృష్ణ, వడ్లమూడి చెంచు నారాయణ, వలేటి వెంకటేశ్వర్లు, చీదెళ్ళ పిచ్చయ్య, రాధాకృష్ణచార్యులు, నందనవనం రామసుబ్బారావు, యర్రా యోగేశ్వరరావు, చల్లా మహేంద్ర, నీలిశెట్టి సురేష్, నందికనమల లక్ష్మణరావు పెట్లూరి సుబ్బారావు తలమంచి బ్రహ్మయ్య, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.









ఘనంగా చిన్నారి సనా జహేరా జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 1)

పొదిలి, మేజర్ న్యూస్ షేక్ సుష్మియ, మదర్ వలి దంపతుల ఏకైక కుమార్తె షేక్ సనా జహేరా మూడో పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లోని ప్రముక్ టౌన్‌షిప్‌లో అత్యంత ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారి సనా జహేరా తన కుటుంబ సభ్యుల హర్షధ్వానాల నడుమ మూడవ సంవత్సర జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి తాత, నాయనమ్మ షేక్ మదర్ , షేక్ చాంద్ బీలతో పాటు బాబాయిలు సుహాన్, సూరజ్ మరియు ఆ టౌన్‌షిప్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారందరూ చిన్నారిని ఆశీర్వదించి, ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషుల రాకతో వేడుక ప్రాంగణం సందడిగా మారింది.



చదువుకున్న పాఠశాల పై మమకారాన్ని, దాతృత్వాన్ని చాటుకున్న ఎస్ఎంసి చైర్మన్, ముక్కెర కరుణాకర్
పాఠశాలలో మౌలిక వసతుల నిమిత్తం 25 వేలువిరాళం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 6)

మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఉన్న మండల పరిషత ప్రాథమిక పాఠశాలలో ఇటీవల ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికల్లో తాను చదువుకున్న పాఠశాలకే ముక్కెర కరుణాకర్, ఏకగ్రీవంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకోవడం జరిగింది. దీంతో పాఠశాల మౌలికవసతుల అభివృద్ధికార్యక్రమంలో భాగంగా 25 వేల రూపాయలను తనవంతు సహకారంగా పాఠశాలలకు వస్తువులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతు ముఖ్యంగా విద్యార్థులు ఫ్లోరిన్ బారిన పడకుండాఉండేందుకు 22 వేల రూపాయలు ఖర్చు చేసి స్వచ్ఛమైన నీటిని విద్యార్థులకు అందించేందుకు రెండు కూలింగ్ వాటర్, ఫ్యూరిఫైయర్లను, 3 వేలువి విలువ చేసే టాయిలెట్లు, సింకులను, కొత్త కొళాయిలను కొనుగోలు చేయడంజరిగిందన్నారు. దీంతో పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు మౌలిక వసతుల అభివృద్ధి భాగంలో నాకు ఏదో ఒక రకంగా పాఠశాలక మౌలికవసతులు కల్పించి నానన్న ఆనందం తృప్తి . ప్రధానోపాధ్యాయుని ప్రోత్సాహంతో దక్కిందని ఎస్ఎంసి చైర్మన్ కరుణాకర్ పాఠశాల పై ఉన్న మమకారాన్ని, దాతృత్వాన్ని చాటుకున్నానన్న తృప్తి, ఆనందాన్నివ్యక్తపరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కస్సెట్టి వెంకట జగన్నాబు మాట్లాడుతుతాను ఏ గ్రామంలో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకువిద్యాబుద్ధులునేర్పడ మే కాక పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు తనవంతు సహకారం చేయడమే కాక ఎంతో మంది దాతలను వెతికి ఒడిసిపెట్టిపాఠశాలలో మౌలికవసతులను కల్పించడమే ఒక పనిగా పెట్టుకుని విద్యార్థులను విద్యలో రాణించి, పాఠశాలలలో అభివృద్ధి భాగంలో తన వంతు భాగస్వామి కావడమే కాక సామాజిక సేవా కార్యక్రమాల్లో నూతన వంతు సహకారం చేయడమే తన యొక్క ఉద్దేశం అన్నారు. ప్రస్తుతం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ తాను చదువుకున్న పాఠశాలకు ఏకగ్రీవంగాఎన్నుకోవడం మాపాఠశాలచేసుకున్నఅదృష్టమన్నారు. ఇలా తను చదువుకున్న స్వగ్రామంలోని పాఠశాలకు విరాళంగా 25 వేల రూపాయలతో పాఠశాలలో అభివృద్ధి పనుల నిమిత్తం ఖర్చు చేయడం కరుణాకర్ మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది. అంతే కాక తనకున్న రెండు సంవత్సరాల కాలపరిమితిలో పాఠశాలను తనకున్న పరిచయులతో గాని పూర్వ విద్యార్థులతో కానీ పాఠశాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దేందుకు చైర్మన్ తో పాటు తనవంతు కూడా సహకారం అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడతానని ప్రధానోపా ధ్యాయుడు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ కుటుంబ సభ్యులు, కమిటీ సభ్యులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులుపాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 6)
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ మార్కాపురం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ మార్కాపురం నందు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ఎస్ఎ-ఎల్ రవికుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరై సందేశం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా రాష్ట్ర జిల్లా మండల స్థాయి పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులకు యుటిఎఫ్ వారు సన్మానం చేయడం అభినందనీయం అన్నారు. సమాజంలో మార్పులు రావాలన్న, దేశం అభివృద్ధి పథంలో నడిపించాలన్న గురువులదే కీలక పాత్ర అని అన్నారు. నాకు చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మర్చిపోనని ఎక్కడ కనిపించినా చిరునవ్వుతో వారికి నమస్కారం చెప్తానని గురువులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. నేను పదవి బాధ్యతలు చేపట్టిన నాటినుండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించి మార్కాపురం జిల్లాలో త్రాగునీరు సాగునీటికి కొరత లేకుండా చేశానన్నారు. వెలిగొండ ప్రాజెక్టు సాధనలోనూ, నూతన మార్కాపురం జిల్లా ఏర్పాటును నేనొక్కడినే సాధించలేదని అన్ని పార్టీల వారు, అన్ని కులాల వారు, మతాలవారు ఇందులో ప్రధాన భూమిక పోషించారన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో విద్యాభివృద్ధి కోసం ఇదే పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్లస్ టు జూనియర్ కాలేజీ నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నానన్నారు. త్వరలో మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. మార్కాపురం చెరువు కట్టను అభివృద్ధి చేసి ట్యాంక్బండ్గా మారుస్తాను అని హామీ ఇచ్చారు. మార్కాపురం పట్టణంలో ఎక్కడా మట్టి రోడ్లు లేకుండా సిమెంట్ రోడ్లు నిర్మిస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ వార్డు తీసుకున్న వారికి లక్ష రూపాయలు మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన వారికి 50 వేల రూపాయలు ఖర్చు చేస్తానని ఇంతకంటే ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆటపాటలతో నిర్వహించుకుందామని అవార్డు పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన ప్రసంగాన్ని ముగించారు. మరో వక్త జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరముల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మన ఉపాధ్యాయులు మనం గౌరవించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని



అన్నారు. ఈరోజు ఉపాధ్యాయులు బోధన కంటే బోధనేతర పనులకు సమయాన్ని ఎక్కువగా వినియోగించాల్సి వస్తుందని, మానసిక ఒత్తిడిలో పిల్లలకు న్యాయం చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర పనులకు కాకుండా బోధనకి అంకితం చేస్తే విద్యా ప్రమాణాలు పిల్లల్లో మెరుగుపడతాయని తెలియజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీ టిఎన్ జగన్నాథ్ గారు మాట్లాడుతూ అవార్డు తీసుకున్న వారికి ఇంకా బాధ్యత పెరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు .చిన్నతనంలోనే పిల్లల్లో విలువలు నేర్పాలన్నారు



,నేటి సమాజంలో మానవతా విలువలు పెంపొందించడం ఎంతో అవసరం అన్నారు. పిల్లల్లో మనోధైర్యాన్ని నింపి ఈ దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు కందుల రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని ఉపాధ్యాయుడే నవ సమాజ నిర్మాత అన్నారు వారిని గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ప్రగడ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ రోజు బోడపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మన రాష్ట్రంలోనే ఒక మంచి పాఠశాలగా గుర్తింపు పొందింది అన్నారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు పోలేబోయిన శ్రీనివాసులు చేస్తున్న కృషి అభినందనీయమని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఆయన అర్హులని కొనియాడారు. అనంతరం రాష్ట్ర జిల్లా మండల స్థాయిలో ఉత్తమ పురస్కారాలు పొందిన 45 మంది ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ పి ప్రభాకర్ నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పాపయ్య వందన సమర్పణ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బికేఎం రఫీ, ఈ కార్యక్రమంలో పాల్గొని యుటిఎఫ్ చేసే అన్ని కార్యక్రమాలలో సిఐటియు సహాయ, సహకారాలు అందిస్తుందని పోరాటాల ద్వారానే ఏదైనా సాధ్యపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీరాములు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పిల్లెబోయిన వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసరెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఉదయగిరి వెంకట్రావు, జెవివి జిల్లా అధ్యక్షులు సైమన్, జెడ్పిహెచ్ఎస్ బాయ్స్. ఉపాధ్యాయులు ఎం వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ఎం వెంకటరెడ్డి, టిడిపి నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, మార్కాపురం ప్రాంతీయ మండలాల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

41, 42 డివిజన్లో ఉన్న గుజ్జుల సరళ దేవినగర్ కి ఇళ్ల స్థలాలకు ఇంటి పన్నులు వేయాలని వినతి పత్రం అందజేసిన సిపిఐ నగర సమితి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 6)
ఒంగోలు నగర పాలక సంస్థలోని 41, 42 డివిజన్లో ఉన్న గుజ్జుల సరళ దేవినగర్ కి ఇళ్ల స్థలాలకు ఇంటి పన్నులు వేయాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలోకార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ని కలిసి వినతి పత్రం అందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గుజ్జుల సరళాధావి నగర్ ఏర్పడి 24 సంవత్సరాలు అయిందని, కాలనీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తెగలకు సంబంధించిన పేద ప్రజలు నివసిస్తున్నారని, మున్సిపల్ కార్పొరేషన్ వారు ఇప్పటికే కరెంటు డోర్ నెంబర్లు, రోడ్లు సౌకర్యం కల్పించారని, ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కాలనీకి నీటి సరఫరా చేస్తున్నారని, కాలనీ శాశ్వత పరిష్కారం మౌలిక వసతులు, డ్రైనేజి మంచి నీటి పైప్ లైన్ అక్కడ ఉన్న ఇండ్లకి ఇంటి పన్నులు వేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ కార్యదర్శి నల్లూరి మురళి, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి ముత్తాన అంజయ్య, నగర సమితి సభ్యులు కైలా అజయ్, బంగారయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం

చిన్నారులు, గర్భిణి స్త్రీలు, బాలింత మహిళలకు నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన సేవలు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ప్లేట్లు, గ్లాసులు, సిబ్బందికి యూనిఫామ్ అందజేసిన మంత్రి స్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి, అక్టోబర్ 6)
కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్లేట్లు, గ్లాసులు, సిబ్బందికి యూనిఫామ్ మంత్రి పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీలుగా పదోన్నతులు పొందిన ముగ్గురు ఆయాలను మంత్రి పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో మహిళలు, పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించడంతో పాటు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండేవి. సకాలంలో టీచర్లకు జీతాలు చెల్లించే వారు కాదు, టీచర్లు నానా ఇబ్బందులు పడేవారన్నారు. నేడు క్రమంగా ప్రతీనెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రెండు సార్లు జీతాలు పెంచిందని గుర్తుచేశారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లలో టెలివిజన్, ఆర్వో వాటర్, ఆట వస్తువులు, చార్టులు ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇలా అన్ని వసతులు కల్పించినట్టు చెప్పారు. అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి వివరించారు.

8న మంత్రి బీసీ జనార్దన్రెడ్డి మార్కూరు, యద్దనపూడి పర్యటన



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 6)
అక్టోబర్ 8 గురువారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్రెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఈనెల 8వ తేదీన మార్కూరు, యద్దనపూడి మండలాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రూ.20.27 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1.00 గంటలకు ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 1.30 లకు క్యాంప్ కార్యాలయంలో 135 మందికి 67.28 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తారు. సాయంత్రం 2.00 గంటలకు రూ.2.90 కోట్లతో మార్కూరు టు ద్రోణాదుల వయా రాజుగారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మార్కూరులో రూ.3.33కోట్లతో రోడ్డు ప్రారంభోత్సవం. రూ 3.90 లక్షలతో కొణిదెన రోడ్డుకు శంకుస్థాపన మహోత్సవం. సాయంత్రం 2.45 గంటల వరకు మార్కూరు వినాయకుడి గుడి వద్ద రూ.2.80 కోట్లతో నిర్మించిన మార్కూరు-గన్నవరం ఆర్అండ్బి రోడ్డును ప్రారంభిస్తారు. సాయంత్రం 3.30 గంటలకు గన్నవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తారు. సాయంత్రం 3.45 గంటలకు పూనూరు గ్రామానికి చేరుకొని రూ.3 కోట్లతో నిర్మించిన ఆర్ అండ్ బి రహదారిని ప్రారంభిస్తారు. రూ. 29 లక్షల వ్యయంతో ఫిల్టర్ బెడ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. రెండు విలేజ్ హెల్త్ క్లినిక్ లు రూ.66 లక్షలు ప్రారంభోత్సవం
వెటర్నరీ హాస్పిటల్ రూ.35లక్షలతో శంకుస్థాపన, హోమియోపతి హాస్పిటల్ రూ.32 లక్షలు ప్రారంభోత్సవం. రూ.70 లక్షల సిసి రోడ్లను ప్రారంభిస్తారు. 600 ఎస్సీ నివాసాలకు జలజీవన్ మిషన్ రూ.94.30 లక్షలు ఇంటింటికి కుళాయిలు ప్రారంభోత్సవం పల్లె పండుగలో భాగంగా రూ.41.30 లక్షలతో సిసి రోడ్లకు శంకుస్థాపన. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

విద్యార్థుల పఠన సామర్థ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 6)
కంభం మండలం రంగాస్ట్రీట్లోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి టి. అబ్దుల్ సత్తార్, మండల వనరుల కేంద్రం ప్రతినిధి మురళి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, అభ్యాస స్థాయిలు, పాఠశాల నిర్వహణ, రికార్డులు, పరిశుభ్రతను పరిశీలించారు. మూడో, నాలుగో, ఐదో తరగతుల విద్యార్థుల పఠన, రచన, గణిత నైపుణ్యాలను అధికారులు పరిశీలించారు. నాలుగో, ఐదో తరగతుల విద్యార్థుల పఠన సామర్థ్యం ఆశించిన స్థాయిలో లేదని గుర్తించారు. విద్యార్థుల చదువు నైపుణ్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థుల నోట్బుక్స్, బోధనా రికార్డులు, అంచనా రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిశుభ్రత, తరగతి గదుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిరోజూ పఠన కార్యక్రమాలు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల ఫలితాలను విశ్లేషించి విద్యార్థుల్లో ఉన్న అభ్యాస లోపాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరిచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం కొనసాగించాలని, పాఠశాల పరిశుభ్రతతో పాటు విద్యా ప్రమాణాలను నిరంతరం కొనసాగించాలని మండల విద్యాశాఖాధికారి సూచించారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

మండలంలో “సీసీ రోడ్ల పల్లె పండుగ”

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, అక్టోబర్ 6)

మార్కాపురం మండలంలోని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి “పల్లె పండుగ” కార్యక్రమంలో భాగంగా కొనకనమిట్ల మండలంలోని వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల శంకుస్థాపనలు చేశారు. కొనకనమిట్ల మండలంలో మర్రిపాలెం బీసీ కాలనీ, రూ.30 లక్షలు, అంబాపురం– రూ.68 లక్షలు, కొనకనమిట్ల – రూ.50 లక్షలు, గార్లదిన్నె,, 30 లక్షలు,, గొట్లగట్టు– 60 లక్షలు, గరిమనపెంట– ఎదుబాటి పల్లి – రూ.40 లక్షలు, పెద్దారికట్ల, 40 లక్షలు, గ్రామముల నందు లిపల్లె పండుగ 3.0 లో భాగముగాసీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం నందు పాల్గొన్నారు. గార్లదిన్నె గ్రామంలో జరిగిన సిరి పరుపు మహేష్ కుమారుని పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి కేక్ కట్ చేసి బాబును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో తట్టెడు మట్టి కూడా పోయిన గ్రామాల్లో కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొని ఉంది. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ సుమారు మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో కొనకనమిట్ల మండలంలో వివిధ గ్రామాల్లో సిసి రోడ్లకు మంగళవారం శంకుస్థాపన చేశామని, గతంలో గ్రామాల అభివృద్ధి వైసిపి నాయకులు గాలికి వదిలేసారన్నారు. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధితో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్వాగతం పలుకుతున్నారని, ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పని చేసే వారిని ఆశీర్వదించాలని కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి కుల పరంగా చెప్పి ఓట్లు దండుకునే వైసిపి నాయకులు నమ్ముకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి సీసీ రోడ్ల ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి భారీ ఎత్తున స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), తదితరులు పాల్గొన్నారు.






వెలిగొండ పునరావాస కాలనీల్లో మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం

(షణ్ముఖ వెలుగు, స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 6)

వెలిగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీల్లో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇడుపూరు 1, ఇడుపూరు 2, వేములకోట పునరావాస లేఔట్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, వెలిగొండ ప్రాజెక్టు సిబ్బంది, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా లేఔట్లలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీల్లో మిగిలి ఉన్న పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పునరావాస లేఔట్లలో ప్లాట్ల గుర్తింపు స్పష్టంగా ఉండేలా రాళ్లు పాతి, నంబర్లు వేయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా లేఔట్లలో అవసరమైన లెవెలింగ్ పనులను వేగంగా చేపట్టి పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ లైట్ల ఏర్పాటు, మంచినీటి వసతి కల్పన వంటి మౌలిక సదుపాయాల పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకుని నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కాలనీల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, పెండింగ్ పనులను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది, తహసిల్దార్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి విస్తృతస్థాయి సమావేశం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 6)

జరుగుమల్లి మండలం నర్సింగోలు ఈనెల 9వ తేదీ ముఖ్యమంత్రి





చంద్రబాబు నాయుడు పట్టాదారు పాస్ పుస్తకం కార్యక్రమానికి పాల్గొంటున్నాడు. స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం టిడిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ నర్సింగోల్లో సభలో విజయవంతం చేయాలని మండలంలోని గ్రామాల నుంచి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు పాల్గొనాలని సూచించారు. అనంతరం వర్చువల్ విధానం ద్వారా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నర్సింగోల్లో జరిగే సమావేశానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సభలో జయప్రదం చేయాలని తెలిపారు. ఈ నెలలోనే ఎంపీటీసీ ఎలక్షన్స్ జరిగే అవకాశం ఉందన్నారు ప్రతి ఒక్కరు ఇప్పటినుంచే ఎలక్షన్లకు సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణకోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, మోరు బోయిన మాల్యాద్రి, పల్లపోతు ప్రసాద్,అనుమోలు సుధాకర్ బాబు, మన్నెం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, మండవ మురళీమోహన్, నంది కనుమ బ్రహ్మయ్య,అనుమోలు రాజా రవీంద్ర,సన్నమరి నరసింహారావు, గట్టిపోయిన మల్లికార్జునరావు, బోయపాటి రమణారెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, ఎర్ర నరేంద్ర, చల్లా శ్రీనివాసరావు, జి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో మద్యం దుకాణాల లాటరీపై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 6)

పర్చూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఏ4 మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు పై అధికారులు దరఖాస్తుదారులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని నాలుగు మద్యం దుకాణాల లైసెన్సులను లాటరీ విధానంలో కేటాయించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు పాల్గొని మద్యం దుకాణాల లైసెన్సుల నిబంధనలు, దరఖాస్తు విధానం, లాటరీ ప్రక్రియ తదితర అంశాలను వివరించారు. దరఖాస్తుదారులు నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.


తౌషిక్, మౌలాబీ మృతులపై సీబీఐ విచారణ జరపాలి



(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, అక్టోబర్ 6)

సింగరాయకొండలోని శ్రీచైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన తౌషిక్, ఆయన తల్లి మౌలాబీ మృతులపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 12న ఒంగోలులో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సోమవారం మేదరమెట్లలో ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద వెంకటేశ్వరరావు, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ మృతుల వెనుక వాస్తవాలు వెలుగులోకి రావాలంటే నిష్పక్షపాత సీబీఐ విచారణ అవసరమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మహాధర్నాకు ప్రజలు, విద్యార్థులు, యువత, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పాలపర్తి సురేష్, మంద అర్జున్, తేల శ్రీనివాసరావు, షేక్ హుస్సేన్, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

8న రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత టూర్



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 6)

రాష్ట్ర హోం శాఖ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఈ నెల 8వ తేదీన పర్చూరు, మార్టూరు మండలాల్లో పర్యటించనున్నారు. రూ.17.98 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు,శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. ఉదయం 9.00 గంటలకు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు, ఉదయం 9.20 గంటలకు ఇందిరా కాలనీ వద్ద రూ.2.50 కోట్లతో 22 సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, ఉదయం 9.30 గంటలకు రూ.5 కోట్లు నూతనంగా నిర్మిస్తున్న ఎస్టీ హాస్టల్ భవనం పరిశీలన, ఉదయం 9:50 గంటలకు అష్టలక్ష్మి గుడి వద్ద నూతన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, ఉదయం 9.55 గంటలకు అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉదయం 10.15 గంటలకు రూ.1.27 కోట్లుతో జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన, రూ.35 లక్షలతో వెటర్నరీ హాస్పిటల్ శంకుస్థాపన, రూ.12.50 లక్షలతో ఫిల్టర్ బెడ్ ప్రారంభోత్సవం, రూ.4.40 కోట్లు అగ్నిమాపక కేంద్రంకు శంకుస్థాపన, ఉదయం 10.40గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల రోడ్డు రూ.44 లక్షలతో శంకుస్థాపన, ఉదయం 10:50 గంటలకు పంచాయతీ కార్యాలయం వద్ద సభ, అనంతరం రూ.3 కోట్లతో స్వయం సహాయక బృందాలకు శ్రీనిధి రుణాలు, పనిముట్లు అందజేత మధ్యాహ్నం 1.30 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో రూ.67లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తారు.

రక్తదానం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 6)

మండల కేంద్రమైన ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఒంగోలు రిమ్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ చీఫ్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకర బాబు, వాలంటీర్లు పాల్గొని రక్తదానం చేశారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వై సుధాకర బాబు, వాలంటీర్లను ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి అభినందించారు.

ఘనంగా 9వ జాతీయ పోషణ మాసం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 6)

మంగళవారం కనిగిరి మండలంలోని చిన అలవలపాడు అంగనవాడి కేంద్రం నందు 9వ జాతీయ పోషణ మాసం మన అంగన్వాడీ– మన బాధ్యత అనే స్ఫూర్తితో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా “అంగన్ వాడి ఉత్సవం” కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట కేంద్రంలో పోషకాహార “లోగో” ను ప్రదర్శించి, పిల్లలు పాటలతో అభినయం చేశారు. తదుపరి పార్వతి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, కిశోర్ బాలికలు చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఐదు ప్రధాన అంశాలైన ఆహార వైవిధ్యం, తగినంత ప్రోటీన్, కేంద్రంలో తాజా వేడి భోజనం, మునగాకు వినియోగం, కొత్త మెనూ చార్ట్ ప్రదర్శన, ఇంటికి ఇచ్చే మెనూ పరిమాణం, పూర్వ ప్రాథమిక విద్య, అంగన్వాడి నిర్వహణ కమిటీల పాత్ర, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి అవగాహన కలిగించారు. ప్యాకెట్ ఫుడ్స్ పక్కన పెడదాం– ప్రకృతి ప్రసాదించిన ఆహారం తిందాం! జంక్ ఫుడ్ ను విస్మరిద్దాం–ఆరోగ్యభారతాన్ని నిర్మిద్దాం! అని లబ్ధిదారులకు పిలుపు నిచ్చారు. వైద్య సిబ్బంది మాతృ సంరక్షణ, టీకాలు, పరిశుభ్రత గురించి తెలియజేశారు .లబ్ధిదారుల నుండి అభిప్రాయాలను స్వీకరించారు.తదుపరి పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించి, గ్రామములో పోషక విలువలపై నినాదాలతో అవగాహన “ర్యాలీ” నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఐ భాస్కర్, ఆశావర్కర్ ఎన్ కొండమ్మ, అంగనవాడి టీచర్లు ఎం జ్యోతి, సిహెచ్ సరస్వతి, పి కళ్యాణి, గ్రామంలో గర్భవతులు, బాలింతలు, కిశోర్ బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.



